షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 282 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 29 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 270 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 14 August 2024 PAGES : 8 PRICE : 5/-

వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

హైకోర్టుకు ఇద్దరు శాశ్వత న్యాయమూర్తులు

జడ్జిలతో ప్రమాణ స్వీకారం చేయించిన సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్

అమరావతి

ఏపీ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వెణుతు రుమల్లి గోపాల కృష్ణా రావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హై కోర్టు ప్రాంగణంలోని ఫస్ట్ కోర్టు హాల్ లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఇరువురితో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టు లో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న ఇరువురిని సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను భారత రాష్ట్రపతి ఆమోదించిన పిదప వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

కోల్‌కతా ఘటన భయానకం..

- రాష్ట్రపతి తొలి స్పందన
- మహిళలపై జరుగుతున్న నేరాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలి
- అక్కాచెల్లెళ్లు, కుమార్తెలు ఇలాంటి అఘాయిత్యాలకు గురికావడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించదు
- నీచమైన ఘటనల విషయంలో సమాజం తనను తాను ఆత్మపరిశీలన చేసుకోవాలి

రివర్స్ టెండరింగ్ విధానానికి ఇక చెల్లు

- పత్తి రైతుకు గుడ్‌న్యూస్ చెప్పిన ప్రభుత్వం..
- ఎక్సైజ్ శాఖలో సెబ్ రద్దు
- మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం
- పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం
- మున్సిపాలిటీల్లో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదం

అమరావతి

ఏపీలో రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేసి పాత విధానం లోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం. ప్రస్తుతం పనులు చేస్తున్న గుత్తేదారు సంస్థనే కొనసాగించేందుకు అంగీకారం. ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం . స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో రద్దుకు తీర్మానం . సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఏపీ క్యాబినెట్ ఆమోదం. ఏపీలో మున్సిపాలిటీల్లో

- మిగతా3లో

వైద్యారోగ్య శాఖ ఇంకా నిద్ర మత్తు వీడలేదు

- ఏపీలో కూటమి సర్కారుపై వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు
- "పల్లెలు మంచం పట్టాయి
- బాధితులతో ఆసుపత్రులు నిండిపోయాయి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులకు చికిత్స అందిస్తున్న దీన దుస్థితి ఉంది
- విషజ్వరాల కాటుకు ప్రజలు బలి కాకముందే కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలి"

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. రాష్ట్రాన్ని విష జ్వరాలు రాష్ట్రాన్ని వణికిస్తుంటే.. కూటమి సర్కారుకి కనీసం సూది గుచ్చినట్టయినా లేదని ఆరోపించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో రాష్ట్రం జ్వరాంధ్రప్రదేశ్‌గా మారితే.. వైద్యారోగ్య శాఖ ఇంకా నిద్ర మత్తు వీడలేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "పల్లెలు మంచం పట్టాయి. బాధితులతో ఆసుపత్రులు నిండిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులకు చికిత్స అందిస్తున్న దీన దుస్థితి ఉంది. ఓపీ ఫుల్..వైద్యం నిల్.. అన్నట్లు ఉంది రాష్ట్రంలో సర్కారు వైద్యం పరిస్థితి. నియంత్రణకు చర్యలు మాత్రం లేవు. గత సర్కారును తిడుతూ ఐదేళ్లు కాలయాపన చేసేస్తారా?. జ్వరాలను అరికట్టడంపై ఇంతవరకు కార్యాచరణ లేకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితిని తలపిస్తోంది. విషజ్వరాల కాటుకు ప్రజలు బలి కాకముందే కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.

మంచిపేరు దెబ్బతింటోంది

- ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తన కారణంగా ఇన్నాళ్లు నిర్మించుకున్న మంచిపేరు దెబ్బతింటోంది
- పేపర్ల నిండా వారు చేసిన పొరపాట్లను ప్రస్తావిస్తూ వార్తలు వస్తున్నాయని అసంతృప్తి
- ఇక మంత్రులు కూడా జాగ్రత్తగా ఉండాలి
- తమ తమ జిల్లాలోని ఎమ్మెల్యేలు, నాయకులను దిశానిర్దేశం చేయాలి

30న బీజేపీలో చేరుతున్నా

- పార్టీ తనకు ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తిస్తా..
- మాజీ సీఎం చంపై సోరెన్ కీలక వ్యాఖ్యలు
- గిరిజనుల సంక్షేమంతో పాటు జార్ఖండ్ ప్రజల అభివృద్ధికి పాటుపడతా

ముందుకు సాగని 100 రోజుల ప్రణాళిక

సెప్టెంబర్ 22వ తేదీకి 100 రోజుల పూర్తి

విజయవాడ

ఆంధ్రప్రదేశ్‌లో రెండున్నర నెలల క్రితం ఏర్పాటైన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన, ప్రణాళికపై దృష్టి పెట్టింది. మొదటి 100 రోజుల పాలనలో గత ప్రభుత్వం కంటే భిన్నంగా చేశామని చెప్పేలా నిర్ణయాలు, కార్యాచరణ, విజయాలు ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. దీంతో ఆ మేరకు లక్ష్యాలను ఏర్పరచుకుని ఆ టార్గెట్ పై దృష్టి సారించాయి అన్ని శాఖలు.. సెప్టెంబర్ 22వ తేదీకి 100 రోజుల పూర్తికానున్నాయి. ఇక కేవలం 26 రోజుల గడువు మాత్రమే ఉండడంతో వడివడిగా 100 ప్రణాళికకు అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రజల కోటి ఆశలతో జూన్ 12వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అసహజమైన మెజారిటీ, అసాధారణమైన ఆధిక్యత దక్కించుకున్న కూటమి తమపై ప్రజల అంచనాలను నిలబెట్టుకునేందుకు పెద్ద ఎత్తున మార్పులు చేసి చూపించాలని నిర్ణయించుకుంది. ఆ మేరకు మొదటి రోజు నుంచే పక్కా ప్రణాళిక లిఖించుకుంది. మొదటి వంద రోజుల్లో పాలనలో మార్పు తెచ్చామన్న వైఖరిని

- మిగతా3లో

రివర్స్ టెండరింగ్ విధానానికి ఇక చెల్లు

-మొదటిపేజీ తరువాయి

269 పోస్టుల భర్తీకి క్యాబినెట్ నిర్ణయం. మున్సిపాలిటీల్లో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదం .త్వరలోనే వీటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల. పౌరసరఫరాల శాఖకు సంబంధించి 2,771 కొత్త రేషన్ షాపులఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్. అటు ఎక్సైజ్, సచివాలయాల పునర్వ్యవస్థీకరణ, ఎం.డి. యూ వాహనాల రద్దు సహా పలు అంశాల పై నిర్ణయాలు తీసుకున్నారు.

రాష్ట్రంలో పత్తి రైతులకు అండగా ఉంటామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రాష్ట్రంలో పండించే పత్తి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత తెలిపారు. ముఖ్యంగా పత్తిలో ప్లాస్టిక్‌తో పాటు ఇతర వ్యర్థాల కారణంగా రైతుకు ధర రావడం లేదన్నారు. పత్తిలో వ్యర్థాల తొలగింపుతోనే అధిక ధర వస్తుందన్నారు. ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి సవిత సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా రైతులను చైతన్యం చేయాలన్నారు. పత్తి రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటుందని తెలిపారు.

ప్రత్యేక సమావేశం..

అమరావతిలోని సచివాలయంలో పత్తిలో వ్యర్థాల తొలగింపు, రైతులకు అధిక ధర లభ్యంపై జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లరు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయం విద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులతో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత సమావేశమయ్యారు. పత్తిలో వ్యర్థాల వల్ల ధర తగ్గుముఖంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత పవర్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2017-18లో 20.50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి జరగ్గా, 2023-24లో 11.58 లక్షల బేళ్ల ఉత్పత్తికి తగ్గిపోయిందన్నారు. ప్లాస్టిక్, గోనె సంచుల్లో పత్తిని ప్యాకింగ్ చేయడం వల్ల జిన్నింగ్ సమయంలో వ్యర్థాలు బయటపడుతున్నాయన్నారు. దీనివల్ల పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు ధర కూడా తగ్గుతోందన్నారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు. పత్తి సేకరణ సమయంలో కాటన్ సంచులు వాడకం వల్ల ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పడే అవకాశం ఉండదన్నారు. దీనికి వ్యవసాయశాఖాధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని మంత్రి సవిత సూచించారు.

ఈ క్రాప్‌తో మేలు..

ఈ క్రాప్ లో తప్పనిసరిగా పత్తి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. ఈ క్రాఫ్‌లో నమోదు చేసిన పంటను కొనుగోలు చేయాలని సీసీఐ ప్రతినిధులకు మంత్రి స్పష్టంచేశారు. అదే సమయంలో ఈ క్రాప్ లో నమోదు వల్ల ప్రభుత్వం అందించే ఫలాలతో లబ్ది పొందొచ్చుననే విషయంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. అంతిమంగా రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వచ్చే పత్తిని కొనుగోలు చేయబోమని రైతులకు తేల్చి చెప్పాలన్నారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. అంతిమంగా రైతులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. జ్యూట్ సంచులు, కాటన్ సంచులు వినియోగంలోకి తీసుకురావాలని, రైతులను చైతన్యం చేసేందుకు అధికారులు, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లు యాజమాన్యాలు, సీసీఐ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని రైతుల దగ్గర పంట కొనుగోలు చేస్తే జన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లకు సెస్ మినహాయింపుపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

గ్రామ సచివాలయ సిబ్బంది కుదింపు

నెల్లూరు : ఏపీలో వివిధ శాఖల్లో ఉద్యోగుల బదిలీలు జరుగుతున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల శాఖలో కూడా ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. సచివాలయాల శాఖపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో అవసరాన్ని మించి ఉద్యోగులు ఉన్నారని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. దీంతో అదనపు ఉద్యోగులను వివిధ శాఖల్లో సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో 1,26,000 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.ఒక్కో సచివాలయంలో 11 మంది సిబ్బంది ఉన్నట్లు గుర్తించిన కూటమి ప్రభుత్వం...వీరిలో కొంత మందికి సరైన విధులు లేవని అభిప్రాయపడింది. అటువంటి వారిని మండల, డివిజన్ స్థాయిలోని ప్రభుత్వ ఆఫీసుల్లో నియమించాలనే ఆలోచన చేస్తుంది. చాలా సఈ ప్రక్రియలో భాగంగా గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఇరిగేషన్ శాఖలో ఏఈలుగా సర్దుబాటు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దాదాపుగా 660 మందిని ఏఈలుగా నియమించాలని జలవనరులు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ను ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. పనిలేకుండా ఉన్న వారిని మిగతా శాఖల్లో సర్దుబాటుచేసి, సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం చాలా సచివాలయాల్లో 4 నుంచి 8 మంది సిబ్బంది ఉన్నారు. వీఆర్వోను కూడా సచివాలయ శాఖలో భాగంగా చూస్తున్నారు. ఉద్యోగుల సర్దుబాటుపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. బదిలీ కోరుకునే ఉద్యోగులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం ఉద్యోగులు తగిన ధ్రువపత్రాలు సమర్పించాలి. ఖాళీల ఆధారంగా ఉన్నతాధికారులు బదిలీ ప్రక్రియ చేపట్టనున్నారు. జిల్లా వారీగా ఉన్నతాధికారులు బదిలీలపై ఆదేశాలు జారీ చేస్తున్నారు.బదిలీ కోరుకునే ఉద్యోగులు సంబంధిత వెబ్‌సైట్‌లో మెరిట్, సీనియారిటీ వివరాలు నమోదు చేయాలి. దరఖాస్తును ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అపాయింట్మెంట్ అథారిటీ పరిశీలించి, కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఇవాళ్టి వరకు బదిలీ దరఖాస్తులు స్వీకరిస్తారు. నెలాఖరులోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేస్తారు. అయితే క్రమశిక్షణా చర్యలకు గురైనా ఉద్యోగులు, ఏసీబీ, విజిలెన్స్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు బదిలీలకు అనర్హులు.ఉద్యోగి తమ సొంత గ్రామాలకు బదిలీ అయ్యేందుకు దరఖాస్తు చేసుకోకూడదు, తప్పుడు సమాచారంతో బదిలీకి దరఖాస్తు చేసుకుంటే వారిపై క్రమశిక్షణా చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ఐటీడీఏ పరిధిలో రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు బదిలీల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తారు. అలాగే కౌన్సెలింగ్‌కు రాని ఉద్యోగుల దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవద్దని గ్రామ, వార్డు సచివాలయ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది.

GRAMA SACHIVALAYAM
గ్రామ సచివాలయము

అజ్ఞాతంలోకి భూమన ఫ్యామిలీ

తిరుపతి : భూమన కరుణాకరరెడ్డి.. వైసీపీ సీనియర్ నేత. మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి అత్యంత ఆప్తుడైన ఆయన తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని సీనియర్ లీడర్. కాంగ్రెస్‌తో పొలిటికల్ కెరీర్ ప్రారంభించిన ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డికి కూడా ఎంతో సన్నిహితంగా మెలిగారు. అలా అప్పట్లో 2004-2006 వరకు తుడా చైర్మన్‌గా పనిచేశారు. 2006-2008 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలా వైఎస్ కుటుంబంతోనే తన పొలిటికల్ కెరీర్ కొనసాగిస్తూ వచ్చారు.జగన్ కాంగ్రెస్ నుండి బయటకు వచ్చిన తరువాత ఆయన బాట పట్టిన భూమన వైసిపి లో కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికలలో రెండోసారి తిరుపతి ఎమ్మెల్యేగా గెలిచి.. రెండోసారి టీటీడీ చైర్మన్ పదవి నిర్వహించారు. ఇలా వైఎస్ కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో వరుసగా పదవులు అనుభవించిన భూమన.. గత ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా తన కుమారుడు భూమన అభినయ్‌రెడ్డిని తిరుపతి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయించారు. అయితే ఎన్నికల్లో కుమారుడు ఓటమి తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం తిరుపతి వైసీపీ శ్రేణులకు అంతుపట్టకుండా తయారైంది.భూమన గతంలోనే ఎన్నికలలో పోటికి దూరంగా ఉంటానని.. రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని చెప్పుకొచ్చారు. అయితే ఎన్నికల్లో తన వారసుడితో పాటు వైసీపీ ఘోర ఓటమి తర్వాత మీడియా ముందుకి రాకపోవడంతో పాటు.. తిరుపతి ప్రజలకు కూడా కనిపించడం మానేశారు. దానికి కారణం ఏంటనే చర్చ జిల్లా పొలిటికల్ సర్కిల్లో జరుగుతోంది. ఓటమి తరువాత పార్టీ కీలక నేతలంతా వెళ్లి జగన్‌ని కలుస్తున్నా.. భూమన మాత్రం తాడేపల్లి వైపు తొంగి చూడలేదు. తండ్రితో పాటు తనయుడు అభినయ్‌రెడ్డి సైతం తిరుపతి వైసీపీ కార్యకలాపాల్లో కనిపించడం లేదు.అయితే భూమన కుటుంబం అంతలా సైలెంట్ అవ్వడానికి కారణంప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రాజకీయ పరిణామాలే అంటున్నారు. వైసీపీ కీలక నేతలైన మాజీ మంత్రులు జోగి రమేష్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, కొడాలి నాని, వంశీ వంటి వారు అవినీతి ఆరోపణలు, దౌర్జన్యాల కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఇక జోగి రమేష్ కుమారుడు రాజీవ్ అగ్రిగోల్డ్ కేసులో జైలు పాలయ్యారు. అలా వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలోనే భూమన కరుణాకర్‌రెడ్డి జాగ్రత్తపడుతూ మౌనంగా ఉన్నారన్న చర్చ నడుస్తోంది.భూమన కుటుంబం మీద కూడా కూటమి నేతలు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు చేశారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా జరిగిన మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించి టీడీఆర్ బాండ్లలో దాదాపు 4 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఇప్పటికే సీఐడీ పోలీసులకు ఫిర్యాదు అందాయి. అందులో భూమన కుమారుడు అభినయ్‌రెడ్డి హస్తం ఉందని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఇక భుమన సైతం టీటీడీ చైర్మన్ గా వ్యవహరించిన సమయంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని.. అవసరం లేకుండా భారీ ఎత్తున నూతన భవనాలు ఏర్పాటు పేరుతో కోట్లాది రూపాయల టీటీడీ సొమ్మును దుర్వినియోగం చేశారని.. దానిపైన విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు.ఆఖరికి టీటీడీ ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి స్థలాల వ్యవహారంలోనూ పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని.. మాజీమంత్రి రోజాతో కలసి భూమన అక్రమాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేస్తున్నారు. అలా తనతో పాటు కొడుక్కి కూడా అవినీతి ఉచ్చు బిగుసుకుంటుండటం.. పార్టీలోని సీనియర్ నేతలు అందరూ వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్న నేపద్యంలో తన దందాలకు ఆధారాలు దొరక్కుండా చేసుకునే పనిలో బిజీ అయి.. సైలెంట్‌గా పని కానిస్తున్నారంట. అందుకే మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ తగలబడిపోయిన ఘటనకు సంబంధించి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు వస్తున్నా.. పెద్దిరెడ్డి కోటరీ నేతల పై కేసులు నమోదు అవుతున్నా భూమన మాత్రం స్పందించడం లేదంటున్నారు.ఇక భూమన రాజకీయ శిష్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం రకరకాల ఇబ్బందులను ప్రస్తుతం ఎదుర్కొంటున్నారు. చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినానిపై జరిగిన హత్యాయత్నం కేసులో ఇప్పటికే 41 నోటీసు అందుకొని విచారణకు హాజరవుతున్నారు. రోజా సైతం ఆడదాం ఆంధ్రా కుంభకోణంలో విచారణ ఎదుర్కోబోతున్నారు. ఇలాంటి సమయంలో సీనియర్ లీడర్‌గా ముందుకొచ్చి పార్టీని నడిపించాల్సిన భూమన నాకెందుకులే అన్నట్లుగా వ్యవహరించడంపై వైసీపీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఇక తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లో వైసీపీ కార్పొరేటర్లు చాలామంది పార్టీ మారడానికి సిద్ధంగా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. తిరుపతి మేయర్ పదవి కూడా వైసీపీ చేజారే పరిస్థితి ఉందంటున్నారు. తిరుపతి కార్పొరేటర్లలో అత్యధికులు భూమన అనుచరులే.. అయినా కూడా మాజీ ఎమ్మెల్యే ఇప్పటివరకు కనీసం కార్పొరేటర్లను పిలిచి మాట్లాడే ప్రయత్నం చేయడం లేదు. పోతే పోతారు ఉంటే ఉంటారు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అసలు తిరుపతి నగరంతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీలో ఏం జరుగుతుందో కూడా ఆయన పట్టించుకోవడం లేదని సమాచారం.తిరుపతి వైసీపీ కార్పొరేటర్లు కూడా భూమన కరుణాకరరెడ్డి, అభినయ్‌రెడ్డిలకు పెద్ద షాక్ ఇచ్చారు.

ముందుకు సాగని 100 రోజుల ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

అవలంభించాలని ఆదేశించింది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఎన్నికల ప్రచారంలో పదేపదే ఎత్తి చూపిన కూటమి నేతలు 100 రోజుల్లో వాటిని సరిదిద్దడంతో పాటు సాధించిన విజయాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుంది. ఆ మేరకు వంద రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఆ గమ్యాన్ని చేరే విధంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దాంతో అన్ని శాఖలు అందుకు సన్నద్ధమై దాదాపు తమ లక్ష్యాల్ని చేరుకునే దశలో ఉన్నాయి. ఇక అందుకు గడువు కేవలం 26 రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నాయి ప్రభుత్వ శాఖలు.వంద రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టే ప్రాధాన్య కార్యక్రమాల ప్రతిపాదనలను వివిధ శాఖలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలకమైన హామీల అమలుకు వివిధ శాఖల ప్రతిపాదనలుపై ప్రభుత్వం కూడా పలు సూచనలు చేసింది. ముఖ్యమంత్రిగా నాలుగవసారి బాధ్యతలు తీసుకున్నాక ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నెలలుగా నిరంతరం అన్ని శాఖలను సమీక్షించారు.. సమీక్షల సమయంలోనే ఆ 100 రోజుల ప్రతిపాదనలపై దిశానిర్దేశం చేయడంతో అధికారులు శరవేగంగా ముందుకు వెళు న్నారు.ఈ ప్రతిపాదనలతో కీలకమైనవి ఒకసారి చూస్తే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ, రాజధాని అమరావతిలో అసంపూర్తి నిర్మాణాల పూర్తికి చర్యలు, రాజధాని నిర్మాణం పై ప్రణాళికలు సిద్ధం చేయడం, ప్రస్తుత పరిస్థితులపై అధ్యయనం చేయించి ఎలా ముందుకు వెళ్ళాలి, ఎప్పుడు ఎక్కడనుంచి తిరిగి ప్రారంభించాలనే అంశాలను చాలా కీలకంగా తీసుకుంది ప్రభుత్వం. వీటితో పాటు వ్యవసాయ శాఖకు సంబంధించి 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాల అందజేత, విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటన, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కు యుద్ధ ప్రాతిపదికన భూమి కేటాయింపు, తల్లిదండ్రులపై భారం లేకుండా కళాశాలలకే ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లింపులు, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, ఎంఎస్‌ఎంఈ సెక్టార్లో ఇన్సెంటివ్స్ ప్రకటనతో ఆయా శాఖల వారీగా వచ్చిన అందుకే ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే హోంమంత్రి అనిత ఉన్న స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని వంద రోజుల్లో గంజాయి నిర్మూలనకి అనేక ప్రతిపాదనలని సిద్ధం చేసుకుని అందులో భాగంగా ముందుకు వెళ్లడం కూడా జరుగుతుంది. అలాగే అమరావతి రాజధాని నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే చెన్నై, హైదరాబాద్ ఐఐటి బృందాల చేత వాటిని పరిశీలింప చేసి వాటిపై ఒక నివేదికను కూడా తెప్పించుకున్నాయి. ప్రస్తుతానికి ప్రాథమిక నివేదిక అందినప్పటికీ ప్రభుత్వం ప్రస్తుతం ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ఒక ప్రణాళికని సిద్ధం చేసుకుంటుంది. డిసెంబర్ నుంచి పనులు ప్రారంభించేలా అందుకు అవసరమైన జంగిల్ క్లియరెన్స్ ని ఇప్పటికే ప్రారంభం చేసి సగం పూర్తి చేసుకుంది.. అలాగే ఉచిత ఇసుకపై ఇప్పటికే ప్రభుత్వం పాలసీ ప్రకటించింది.అలాగే 100 రోజుల్లో పూర్తి చేయాలనుకున్న మరికొన్ని శాఖల ప్రతిపాదనలు చూస్తే స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు, స్థానిక సంస్థల్లో బీసీలకు 33% రిజర్వేషన్ లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపడం, కాపు భవన్ నిర్మాణాల పూర్తికి చర్యలు, నూర్బాషా కార్పొరేషన్ ఏర్పాటు, క్రిస్టియన్ మిషనరీస్ ఆస్తుల అభివృద్ధి బోర్డు, ఎక్స్ సర్వీస్మెన్ సంక్షేమ కార్పొరేషన్, తోట చంద్రయ్య, ఇతరుల హత్యలపై విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు, అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ చెల్లింపు, సర్పంచుల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ల వరకు గౌరవ వేతనాల పెంపు పరిశీలన, ఆశా కార్యకర్తల వేతనాలు పెంపు పరిశీలన, డిజిటల్ ఆరోగ్య కార్డుల కార్యక్రమం ప్రారంభం, గుండె వైద్య పరీక్షలు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు, అంబేడ్కర్ విదేశీ విద్య పథకం పునరుద్ధరణ, జూనియర్ లాయర్ల స్టైఫండ్ పెంపు, శాశ్వత కుల ధ్రువపత్రాలు అందజేత, భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు, 13,326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభ లు ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం పనుల తీర్మానాలు లాంటివి ఈ 100 రోజుల ప్రణాళికలో ఉన్నాయి.వీటిలో చాలా వరకు ఇప్పటికే దాదాపుగా పూర్తి కావొచ్చాయి. ఉదాహరణకు రాష్ట్రంలోని 13326 గ్రామపంచాయతీలో ఇప్పటికే గ్రామ సభలు పూర్తిచేసి ఉపాధి పనుల తీర్మానం కూడా పూర్తయింది. అలాగే కార్పొరేషన్ ల ఏర్పాటు లాంటివి ప్రాసెస్ ప్రారంభమై తుది దశకు చేరుకున్నాయి. కావున మరొక 26 రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో వీలైనంత త్వరలో వీటిని పూర్తి చేసి ప్రకటించడానికి శాఖలన్ని సిద్ధమవుతున్నాయి. దీంతో ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఈ స్థాయిలో మార్పులు చేశామని.. కావున ప్రజలు పెట్టుకున్న ఆశలు, అంచనాలు వమ్ము చేయమని ప్రభుత్వం బలంగా చెప్పే ప్రయత్నం చేస్తుంది. 100వ రోజు పెద్ద ఎత్తున వేడుకలా కార్యక్రమాలు నిర్వహించి వీటన్నిటిని ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

మంచిపేరు దెబ్బతింటోంది

అమరావతి: ఏపీ కేబినెట్ భేటీలో సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తన కారణంగా ఇన్నాళ్లు నిర్మించుకున్న మంచిపేరు దెబ్బతింటోందని మంత్రులతో అన్నారు. పేపర్ల నిండా వారు చేసిన పొరపాట్లను ప్రస్తావిస్తూ వార్తలు వస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. దీని వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తోందని విచారం వ్యక్తం చేవారు. ఇక మంత్రులు కూడా జాగ్రత్తగా ఉండాలని, తమ తమ జిల్లాలోని ఎమ్మెల్యేలు, నాయకులను దిశానిర్దేశం చేయాలని చంద్రబాబు సూచించారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ప్రభుత్వంలో కీలక మైన సమాచారం బయటకు పోతోందని చంద్రబాబు అన్నారు. శ్వేత పత్రాల్లో సమాచారం, ఓటాన్ అకౌంట్ వివరాలు, ఇతర కీలకమైన నిర్ణయాలు బయటకు పొక్కడంపై ఆయనం విస్మయం చెందారు. ప్రభుత్వ శాఖల్లో వైసీపీ వేగులు ఉన్నారన్న అంశం కేబినెట్ భేటీలో విస్తృతంగా చర్చించారు. కాగా ప్రభుత్వ శాఖల్లో ప్రక్షాళన ముఖ్యమని కొందరు మంత్రులు సూచించినట్టు తెలుస్తోంది.

కూటమి గెలుపు ఏపీకి ఆక్సిజన్: మంత్రి పయ్యావుల

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి గెలుపు ఏపీకి ఆక్సిజన్ అని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. కూటమి గెలుపు ఏపీకి ఆక్సిజన్ అందిస్తోందని అన్నారు. 100 రోజుల్లోగానే ఏపీకి కేంద్రం చాలా నిధులు ఇచ్చిందని, ఐదేళ్లలో జగన్ పర్యటనలతో కలగని ప్రయోజనం.. సీఎం చంద్రబాబు చేపట్టిన 3 పర్యటనల్లో చేకూరిందని అన్నారు. పోలవరానికి నిధుల విడుదల, అమరావతికి నిధుల సహకారం వంటివి ఏపీకి ఎంతో ఉపయోగకరమైన అంశాలే అని అన్నారు. జగన్ కేసుల కోసం ఢిల్లీకి వెళ్తే.. చంద్రబాబు నిధుల కోసం ఢిల్లీ పర్యటనలు చేపడుతున్నారని పేర్కొన్నారు. జగన్ ఢిల్లీ పర్యటనలకు.. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలకు తేడా ఏంటో ప్రజలకు అర్థమవుతోందని పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.

నామినేటెడ్ పదవులపై ఇంకా సందిగ్ధతే

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి తిరుగులేని విజయాన్ని సాధించింది. మంత్రివర్గం ఏర్పడింది. క్యాడర్ అంతా నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. ఐదేళ్ల పాటు పడిన కష్టాలను.. కేసులని పదవులు పొందడం ద్వారా మర్చిపోవాలని అనుకుంటున్నారు. కానీ రోజులు గడిచిపోతున్నాయి ... పదవుల పందేరం మాత్రం జరగడం లేదు. ఎప్పుడో రెండు నెలల కిందటే కార్యకర్తల నుంచి అభిప్రాయసేకరణ జరిపారు. కానీ ఇప్పటి వరకూ ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. ఎన్నికల్లో పోటీ చేయకపోయినా.. పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇచ్చేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇలాంటి పదవుల్లో చాలా కీలకమైనవి ఉన్నాయి. టీటీడీ చైర్మన్.. ఏపీఐఐసీ చైర్మన్ వంటి పదవులకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అందుకే వాటికి పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే కేబినెట్ హోదా ఉన్న పదవులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాటన్నింటి కోసం పార్టీ కోసం శ్రమ పడిన వారు ఎదురు చూస్తున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఏదీ తేల్చలేకపోతున్నారు. ఇదిగో అదిగో ఊరిస్తున్నారు. ఈ క్రమంలో పదవులు ఫలానా వాళ్లకే నంటూ విస్తృత ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతోంది. అందులో ఎంత నిజం ఉందన్నది ఎవరికీ తెలియదు. నామినెటెడ్ పదవుల్లో ఓ ఫార్ములాను సిద్ధం చేశారని ప్రచారం జరిగింది. 70 శాతం టీడీపీకి.. మిగతా ముప్పై శాతం జనసేన, బీజేపీకి పంచుతారని చెప్పుకున్నారు. అయితే క్యాడర్ మొత్తం టీడీపీదే ఉంటుంది. పొత్తులు ఉన్న చోట్ల త్యాగం చేసి.. ఆయా పార్టీల విజయాలకు పని చేసింది తామేనని టీడీపీ నేతలంటున్నారు. జనసేన పార్టీకి అభిమానులు ఉన్నారు కానీ.. క్యాడర్ లేదని.. ఇప్పుడు ఆ పార్టీలో ఉన్నారన్న కారణంగా పదవులు ఇస్తే పని చేసిన టీడీపీ నేతలు అసంతృప్తికి గురవుతారన్న భావన ఉందంటున్నారు. అలాగే బీజేపీ విషయంలోనూ అదే జరుగుతుందని ... అందుకే పదవుల ప్రకటన ఆలస్యమవుతోందని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాడర్ లో కాస్త అసంతృప్తి ఉంది.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

ఇన్స్టా రీల్స్ లేడీ స్టార్ కౌసర్ భానుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్ఎన్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 28)

ఇన్స్టా గ్రామ్ లేడీ రియల్ స్టార్ కౌసర్ భానుకు బెంగళూరులోని తన నివాసంలో బుధవారం ఎమ్ఎన్ రెడ్డి కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్ ఎన్ రెడ్డి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఇన్స్టా ఫ్రెండ్స్ కూడా పాల్గొన్నారు.

టిజి, అన్నాల మధ్య రాజకీయ చర్చ....?

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 28)

బిజెపి నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుల మధ్య జరిగిన రాజకీయ చర్చ పశ్చిమ ప్రకాశంలో హాట్ టాపిక్ గా మారింది. బుధవారం కాణిపాకంలో వాసవీసత్రంలో వాసవీమాత విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా హాజరైన వీరిరువురి మధ్య రాజకీయ చర్చ జరిగింది. గత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘోర పరాజయం అనంతరం ప్రముఖులు, మాజీ మంత్రులు పార్టీకి గుడ్ బై చెబుతున్న తరుణంలో వీరిరువురి కలయికకు ప్రాధాన్యత ఏర్పడింది.

దొంగాట..!!

రైళ్లలో పెరుగుతున్న చోరీలు, నేరాలు అప్రమత్తతతో సురక్షిత ప్రయాణాలు

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 28)

ప్రయాణం ప్రతి ఒక్కరి జీవితంలో ఓ తప్పనిసరి అంశం. కొద్ది దూరాలకైతే కాలినడక, సైకిల్, ద్విచక్ర వాహనాలపై సరిపుచ్చుతారు. దూరాభారాలైతే కార్లు, బస్సులు, రైళ్లు వంటి వాటిని ఆశ్రయిస్తుంటారు. ఇటీవల కాలంలో రైళ్లలో చోటుచేసుకుంటున్న చోరీలు ప్రయాణికులను కొంత కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ఆదమరిచి నిద్రిస్తున్న వేళ, ఏమరుపాటుగా ఉన్న సమయంలో చోరులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్తున్నారు. ల్యాప్‌టాప్, చరవాణులు అపహరిస్తున్నారు. పరుగులు తీస్తున్న రైళ్లలో చోటుచేసుకుంటున్న గొలుసు దొంగతనాలూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఇక మహిళా ప్రయాణికుల పట్ల వేధింపులూ తక్కువేమీ కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని జాగ్రత్తలు, మరిన్ని మెలకువలు తప్పనిసరి. రైళ్లలో చోటుచేసుకునే నేరాల్లో అత్యధిక శాతం కేసులు నమోదు కావడం లేదు. ఫలితంగా బాధితులకు న్యాయం ఒనగూరడం లేదు. ఉదాహరణకు చెన్నై నుంచి హైదారాబాద్ వెళ్లే రైలులో ఒంగోలు సమీపంలో ఏదైనా నేరం చోటుచేసుకుంటే వెంటనే గుర్తించి సమీప స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ప్రయాణికులు మాత్రం అందుకు భిన్నంగా తమ గమ్యస్థానానికి చేరిన తర్వాత అక్కడి స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. మరికొందరు కేవలం టీసీకి ఫిర్యాదు చేసి వెళ్లిపోతున్నారు. పోలీసులకు తెలపడం లేదు. దీంతో పలు విషయాల్లో బాధితులకు న్యాయం ఒనగూరడం లేదు.

టీసీ, బెడ్‌రోలర్‌కూ సమాచారం..

రైలులో చోరీలు, మహిళల పట్ల వేధింపులు వంటి వాటిపై గస్తీ పోలీసులతో పాటు టీసీకి ఫిర్యాదు చేసి సమీప స్టేషన్ల పోలీసుల సాయం తీసుకోవచ్చు. చోరీ చోటుచేసుకున్న సమయంలో పోలీసులు, టీసీ వంటివారు సమీపంలో కనిపించకపోతే అదే బోగీలో దుప్పట్లు, దిండ్లు సరఫరా చేసే బెడ్‌రోలర్‌కు కూడా సమాచారం ఇచ్చినా రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. రైలు ప్రయాణాల్లో జనరల్, స్లీపర్ బోగీల్లో కిటికీల పక్కన కూర్చునే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి. ప్రధానంగా రైళ్లు స్టేషన్‌కు చేరుకున్నప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి. కొందరు నేరగాళ్లు సమీపంలోనే పొంచి ఉండి కిటికీల పక్కన కూర్చునే మహిళల మెడల్లోని గొలుసులు లాక్కుని ఉడాయిస్తున్నారు. కిటికీల సమీపంలో ఛార్జింగ్ పెట్టిన సెల్ ఫోన్లను అపహరిస్తున్నారు.

139కు ఫిర్యాదుతో పరిష్కారం..

రైలులో ఎక్కడైనా, ఏదైనా నేరం చోటుచేసుకున్నట్లు గుర్తిస్తే బాధితులు వెంటనే 139కు కాల్ చేయాలి. తాము ప్రయాణిస్తున్న రైలు నంబ రు తెలిపితే కంట్రోల్ రూమ్ స్పందిస్తుంది. రైలు ప్రయాణిస్తున్న మార్గం, ప్రస్తుతం అది ఎక్కడ ఉంది అనే వివరాలను ట్రాక్ చేసి వెంటనే ప్రభుత్వ రైల్వే పోలీసు(జీఆర్‌పీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందిస్తారు. అక్కడి నుంచి రైలు వెళ్లే మార్గంలోని జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ స్టేషన్ల సీఐ, ఎస్ఐలకు సమాచారం అందిస్తారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగుతారు.

సొంత గూటికి బీఎమ్ఆర్

(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, ఆగస్టు 28)

కావలి మాజీ ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు సొంత గూటి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండి ఆ పార్టీ టిక్కెట్ పై కావలి శాసనసభ్యుడిగా కొనసాగారు. తదనంతరం అమరావతి రాజధాని కమిటీ సభ్యుడిగా కొనసాగారు. తరువాత రాజకీయ పరిణామాల దృష్ట్యా వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకొని రాజ్యసభ సభ్యుడిగా ప్రస్తుతం ఉన్నారు. తిరిగి ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావటంతో తన సోదరుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సహకారంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రచారం సాగుతోంది. బీద మస్తాన్‌రావు తెలుగుదేశం పార్టీలో చేరిన సమాచారం తెలియడంతో కావలిలో అతని అనుచరకవర్గం ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతున్నారు. ఈ మేరకు కావలి బిపిఎస్ సెంటర్లో టపాకాయలు పేల్చుకొని ఆనందాలు జరుపుకున్నారు. తమ నాయకుడు తిరిగి టిడిపిలో చేరడంతో కార్యకర్తల్లో ఆనందం వెల్లివిరిసింది.

బంగారు బాల్యం కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 28)

జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేది గురువారం ఉదయం 10 గంటలకు ఒంగోలు రిమ్స్ ఆడిటోరియం లో నిర్వహించనున్న "బంగారు బాల్యం" కార్యక్రమానికి నోబల్ అవార్డు గ్రహీత శ్రీ కైలాష్ సత్యార్థి హాజరుకానున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలసి ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సీటింగ్ ఏర్పాట్లు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విధానాన్ని తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, ఒంగోలు ఆర్.డి.ఓ సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి మాధురి, చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం ఉప సంచాలకులు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

(తరువాయి 4లో...)

బంగారు బాల్యం కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

బాధ్యతలు స్వీకరించిన తడ ఎస్ఐ కె కొండప్ప నాయుడు

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, ఆగస్టు 28)

తిరుపతి జిల్లా తడ మండలం ఏపి బార్డర్ పోలీస్ స్టేషన్‌కు బుధవారం ఎస్ఐగా కె కొండప్ప నాయుడు బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా విఆర్ నుంచి తడకు బదిలీ అయ్యారు. శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎస్ఐ తెలిపారు. గతంలో ఈయన గూడూరు జిఆర్‌పి ఎస్ఐగా కూడా విధులు నిర్వహించారు.

ప్రతి బుధ, శని వారాలలో జనవాణి

గునుకుల కిషోర్

సామాన్యుడి గళం వినిపించేలా
జనవాణి
జనసేన భరోసా

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 28)

నగరంలోని గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి అనేక మంది ప్రజలు తమమసమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను చూపే విధంగా పార్టీ పెద్దలు చర్యలు తీసుకుంటారని తెలపడం జరిగింది. జనసేన నాయకులు గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, జమీర్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీపతి రాము, సుభాషిని, ప్రసన్న, నందిని, తదితరులు అర్జీలు స్వీకరించారు.

ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్‌గా కె వెంకటేశ్వరరావు నియాకమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

ఒంగోలు నగర నూతన కమీషనర్ గా కె. వెంకటేశ్వరరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సాపూర్ మునిసిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఇటీవల బదిలీ చేసింది, ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఆయన నూతనంగా బాధ్యతలు స్వీకరించారు,ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సంక్షేమ పథకాలను సకాలంలో లబ్దిదారులకు అందజేస్తామని అన్నారు, నగరంలో ప్రజలకు ప్రతిరోజు మంచినీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపిన ఆయన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సూచనలతో పారిశుద్ధ్య సమస్యను పరిష్కారిస్తామని పేర్కొన్నారు. నగర అభివృద్ధికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. కమిషనర్‌ను పలువురు మున్సిపల్ సిబ్బంది, కార్పొరేటర్లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

నాయి బ్రాహ్మణులకు రూ.25 వేలు వేతనం ప్రకటించడం హర్షనీయం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25 వేల రూపాయలు కనీస వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం పట్ల నాయి బ్రాహ్మణ టిడిపి రాష్ట సాధికార సమితి సభ్యులు పిల్లుట్ల సుధాకర రావు హర్షం వ్యక్తం చేశారు నేడు ఆయన ఒంగోలు లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ ప్రకటించడం, అలాగే నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఫ్రీగా ఇవ్వడం , ఆదరణ పథకం, బీసీ రక్షణ చట్టం, దేవాలయ పాలక మండలాల్లో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి

(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఆగస్టు 28)

మండల పరిధిలోని మాచవరం గ్రామంలో పేకాట శిబిరం పై స్థానిక పోలీసులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు పేకాట జుదరులను అరెస్ట్ చేసి,కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ బి శ్రీకాంత్ తెలిపారు. వారి వద్ద నుండి రూ.1,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ ఉన్నారు.

గ్రామ పంచాయితీ కార్యదర్శి అవినీతి పై విచారణ చేపట్టిన ఇఓపిఆర్‌డి

విచారణ అధికారి తీరు పై మండిపడుతున్న సర్పంచ్

పంచాయితీ కార్యదర్శి అవినీతి అక్రమాల పై ఫిర్యాదు ఇచ్చిన 3వ వార్డు సభ్యుడు కోటి

విచారణకి హాజరయిన బిల్ కలెక్టర్ లు

గ్రామ పంచాయితీ కార్యదర్శి తీరు పై మండిపడ్డ విచారణ అధికారి

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 28)

సింగరాయకొండ గ్రామ మేజర్ పంచాయతీలో గత కొంత కాలంగా చోటు చేసుకున్న అవినీతి అక్రమాల వివాదం మరో మలుపు తిరిగింది. ఇంత కాలం గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచ్ పై డిఎల్‌పిఓ, డిపిఓ, విజిలెన్స్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారణలు జరిగాయి. గ్రామ పంచాయితీ కార్యదర్శి డిపిఓ ఆదేశాలతో గ్రామ పంచాయితీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గదికి గుమాస్తా తాళం వేసుకుని వెళ్లి పోయాడు. దాని పై సర్పంచ్ మరొక తాళం వేశారు. డీపీవో ఆదేశాలతో గ్రామ పంచాయితీ కార్యదర్శి గుమాస్తా గదికి వేసిన తాళాలను కోయించి పంచనామా చేసి రికార్డు స్వాధీనం చేసుకున్నారు. సర్పంచ్ కి సమాచారం లేకుండా అవమానకరంగా వ్యవహరించిన గ్రామ పంచాయితీ కార్యదర్శి పై సర్పంచ్ తాటిపర్తి వనజ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయితీలో అవినీతి అక్రమాలు పెరిగి పోయాయని గ్రామ పంచాయితీ కార్యదర్శి జవ్వాజి రామ కోటయ్య (తూనుగుంట్ల సాయి రామ కిరణ్) చర్యలు గ్రామ పంచాయితీ పరువు ప్రతిష్ఠకి భంగకరంగా ఉన్నాయని, దాని పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణల సమయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి జవ్వాజి రామ కోటయ్య అక్రమాలు, అవినీతి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌తో పాటు జర్నలిస్ట్ నూతలపాటి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదుల పై సింగరాయకొండ పంచాయితీ విస్తరణ అధికారి సుధాకర్ విచారణ చేపట్టారు. విచారణ ఉదయం 10 గంటలకు ప్రారంభం కావలసి ఉండగా వివిధ కారణాలతో మధ్యాహ్నానికి వాయిదా వేశారు. మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేపట్టిన విచారణ అధికారి ముందుగా సర్పంచ్‌ని విచారించారు. విచారణ సందర్భంగా సర్పంచ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి అవినీతి అక్రమాల పై తమ వద్ద అందుబాటులో ఉన్న ఆధారాలతో లిఖిత పూర్వక స్టేట్ మెంట్ సమర్పించారు. గ్రామ పంచాయితీలో కార్యదర్శి గుంటూరు జిల్లా వాసులకు 1933, 1953 సంవత్సరాలలో పుట్టిన వారికి 2024లో జారీ చేసిన ధృవ పత్రాలు, పల్నాడు జిల్లా వారికి, ఒంగోలు వారికి జారీ చేసిన ధృవ పత్రాలను సమర్పించారు. అదే విధంగా గ్రామ పంచాయితీలో ఇంటి పన్ను చేర్పులు, మార్పులకి సంబంధించి తన కింద పని చేసే బిల్ కలెక్టర్‌ల ఫోన్ పే ద్వారా డబ్బు వసూలు చేసి తిరిగి తన ఖాతాకు జమ చేయించుకున్న ఆధారాలను సర్పంచ్ సమర్పించారు. అదే విధంగా జర్నలిస్ట్ శ్రీనివాసరావు తనకి జారీ అయిన నోటీసుతో విచారణకి హాజరయి జిల్లా కలెక్టర్ కి తాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన వద్ద ఉన్న ఆధారాలతో తన వాదన లిఖిత పూర్వకంగా వినిపించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి అవినీతి అక్రమాల ఆరోపణలలో కీలకం అయిన బిల్ కలెక్టర్‌లు తమ వాదనని లిఖిత పూర్వకంగా విచారణ అధికారి కి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ మూడవ వార్డు ప్రజా ప్రతినిధి పాదర్తి కోటి స్పందిస్తూ గ్రామ పంచాయితీ కార్యదర్శి జవ్వాజి రామ కోటయ్య అవినీతి అక్రమాల పై తన వాదన వినిపించి ఈ వ్యవహారం పై అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ అధికారులచే సమగ్ర విచారణ జరపాలని, గ్రామ పంచాయితీ ప్రతిష్టను కాపాడాలని కోరారు. విచారణ సమయంలో యాదృచ్ఛికంగా వచ్చిన ఒక జనన ధ్రువీకరణ పత్రంలో లింగ సవరణ ధృవపత్రాన్ని మూడవ సచివాలయంలో ఇచ్చారని దాని పై గ్రామ పంచాయతీలో స్టాంప్ వేయించుకోవాలని చెప్పడంతో అసలు విషయం వెలుగు చూసింది. దీంతో విచారణ అధికారి మూడవ సచివాలయం కార్యదర్శిని పిలిపించి వివరణ కోరారు. విచారణ సందర్భంగా సర్పంచ్ వనజ విచారణ అధికారి దృష్టికి పరిపాలన పరమైన, సర్పంచ్‌కి సంబంధం లేకుండా చేస్తున్న పనుల గురించి వివరించారు. గ్రామ పంచాయితీ దస్త్రాలు మాయం అయ్యాయని సమాచారంతో గుమాస్తా గదికి వేసిన తాళం పై సర్పంచ్ గా తాను వేసిన తాళం సర్పంచ్ సమక్షంలో కాకుండా కార్యదర్శి డిపిఓ ఆదేశాలతో పగలగొట్టడం అప్రజాస్వామికమని, దాన్ని ఎలా చేస్తారు అని నిలదీశారు. దానికి కార్యదర్శి స్పందన సర్పంచ్ స్థానాన్ని అగౌరవ పరిచే విధంగా ఉండడంతో సర్పంచ్ తనదైన శైలిలో తీవ్రంగా హెచ్చరించారు. విచారణ జరిపిన అధికారి సుధాకర్ అందరి వాదనలను లిఖిత పూర్వకంగా తీసుకున్నారు. విచారణ నివేదికను జిల్లా పంచాయితీ అధికారితో పాటు జిల్లా కలెక్టర్‌కి సమర్పిస్తామని పేర్కొన్నారు.

PRESS Aug 28, 2024, 16:37

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 90 ఏళ్ల ప్రస్థానం

కష్టజీవుల హక్కులు చట్టాల సాధన కోసం అసమాన త్యాగాలు, విరోచత పోరాటాలు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

ఉద్యమాల సమీక్ష భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తాం

29, 30 తేదీల్లో ఒంగోలులో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలు గురు, శుక్రవారాల్లో ఒంగోలులోని కాపు కళ్యాణ్ మండపంలో జరుగనున్నాయి. ఈ సభలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మంది పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ విజయ రాఘవన్ బి వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు ఈ సమావేశాల్లో చర్చించబోయే ఏజెండాను బుధవారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు వివరించారు ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాన్ని 1934లో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య వారి గ్రామమైన అలగానిపాడులో స్థాపించారని తెలిపారు. దున్నే వారికి భూమి దక్కాలని, కనీస వేతనాలకు చట్టం కావాలని, ఆహార భద్రత, సామాజిక న్యాయం సాధించబడాలని, అంతరానీతనం, అవమానాలు, భూస్వాముల దౌర్జన్యాలు అంతరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు సాగాయని గుర్తు చేశారు. అటువంటి పోరాటాల్లో అనేకమంది నిస్వార్ధ ప్రజా నేతలు అసువులు బాశారని, తమ రక్తాన్ని చిందించి హక్కులు, చట్టాలు సాధించారని తెలిపారు. ఈ 90 ఏళ్ల కాలంలో వ్యవసాయ కార్మిక సంఘం చేసిన పోరాటాల ఫలితంగా అసైన్డ్ భూముల చట్టం, ఆహార భద్రత చట్టం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం లాంటి అనేక చట్టాలు సాధించబడ్డాయని తెలిపారు గడచిన పదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం ఈ చట్టాలన్నిటిని సవరించడం లేదా నిర్మూలించటం చేస్తున్నదని కష్టజీవులు హక్కులన్నీ కార్పొరేట్లకు తాకట్టు పెట్టే విధానాలు అనుసరిస్తున్నదని విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం మీద ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం అసైన్డ్ చట్టాన్ని రద్దు చేస్తామన్న నిర్ణయాన్ని తొలగిస్తామని, ఆ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ఎన్నికలకు ముందుగా చెప్పిందని కానీ నేడు డొంక తిరుగుడు మార్గంలో ఆ చట్టాల అమలు కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ సదస్సులలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలంతా విస్తృతంగా పాల్గొంటారని భూ సమస్యల పరిష్కార వేదికలుగా ఆ సభలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఒంగోలులో జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాల్లో భూమి, ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక న్యాయం, మహిళా సమానత్వం లాంటి అనేక సమస్యల మీద చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 24 ఏళ్ల తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ జిల్లాలో తవనం చెంచయ్య, మాదాల నారాయణస్వామి, గుజ్జుల ఎలమందారెడ్డి, పమిడి కోటయ్య, జక్కా వెంకయ్య లాంటి ఉద్దండులు వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని నిర్మించారని వారి అడుగుజాడల్లో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయని ఆకాంక్షించారు. 29వ తేదీ ఉదయం 10 గంటలకు జండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఏ. విజయ రాఘవన్ సమావేశాల్లో ప్రారంభ ఉపన్యాసం చేస్తారని తెలిపారు. పత్రికా విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్
వ్యవసాయ కార్మిక సంఘం
ప్రకాశంజిల్లా కమిటీ

నాగులుప్పలపాడు ఎస్ఐగా బి శ్రీకాంత్

PRAKASAM POLICE
నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్
PRAKASAM POLICE

(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఆగస్టు 28)

సాధారణ బదిలీల్లో భాగంగా నాగులప్పలపాడు నూతన ఎస్ఐగా బి శ్రీకాంత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నాగులుప్పలపాడు ఎస్ఐగా పనిచేస్తున్న బ్రహ్మనాయుడును విఆర్ కు బదిలీ చేస్తూ ఎస్పీ దామోదర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం బాధ్యతలు చేపట్టిన నాగులప్పలపాడు ఎస్ఐ శ్రీకాంత్‌ను సిబ్బంది, పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉలవపాడు నూతన ఎస్ఐ కె అంకమ్మకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ పార్టీ అధ్యక్షులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 28)

మండల కేంద్రమైన ఉలవపాడు మండల నూతన ఎస్ఐ కె అంకమ్మ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఉలవపాడు మండల వైసీపీ నాయకులు ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వీరేపల్లి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ నన్నం పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా, చాగొల్లు పార్టీ నాయకులు లేళ్ళపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పాలూరి వారి వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 28)

మండలంలో పాలూరివారిపల్లి గ్రామంలో పాలూరి వారి వివాహ వేడుకలకు కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువు నందినిరెడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పాలూరు చిన్న సుబ్బారెడ్డి, బుజ్జి, పెద్ద నాగిరెడ్డి, చిన్న నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, ఏడుకొండలు, శశి కుమార్ రెడ్డి, సూర్యకిరణ్‌రెడ్డి, కుమారి, సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు నాగేందర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూరిశెట్టి వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న చింతలచెరువు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 28)

మండలంలోని నందనవనం ఎంపీటీసీ నారాయణ స్వామి కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో మాజీ రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు కత్తి రాజారావు, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, నాగేంద్ర, వైసీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, ఖాసీంసా, కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ల శ్రీను, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి

ప్రకాశం జిల్లా అర్జీలను రాష్ట్ర నాయకత్వానికి అందజేసిన ప్రకాశం సిపిఐ జిల్లా సమితి

విజయవాడలో ఘనంగా జరిగిన రాష్ట్రస్థాయి భూ బాధితుల సదస్సు

60 మంది తరలి వెళ్ళిన భూ బాధితులు

నేడు రెవిన్యూ శాఖ మంత్రితో చర్చలు జరపనున్న సిపిఐ రాష్ట్ర నాయకత్వం

భూ అక్రమ లావాదేవీలను రద్దు చేయాలి
పేదల స్వాధీనంలోని సాగుభూములకు, ఇళ్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

భూ బాధితుల సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా సిపిఐ రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ ప్రకాశం జిల్లా సమితి కోరింది. విజయవాడలో సిపిఐ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో భూ బాధితుల రాష్ట్ర సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జెల్లీ విల్సన్, ఓబులేసు, హరినాథ్‌రెడ్డి, జగదీష్ తదితరులకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా వచ్చిన భూ బాధితుల అర్జీలను ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఏం ఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, పి వి ఆర్ చౌదరి, కే వీరారెడ్డి, ఎస్ డి మౌలాలి,పి ప్రభాకర్, జిపి రామారావు, విజయ తదితరులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో గత ఐదు సంవత్సరాల కాలంలో భూ కుంభకోణాలు అనేకం జరిగాయన్నారు. ఒంగోలు పరిసర ప్రాంతాలలో నకిలీ స్టాంప్ కుంభకోణాలతో చాలామంది భూమి అన్యాక్రాంతం అయింది అన్నారు. అంతేకాకుండా మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు ప్రాంతాలలో కూడా భూకబ్జాలు దర్జాగా జరిగాయన్నారు. వీటన్నిటి పై గత ప్రభుత్వం సిట్ వేసిన అది నామమాత్రంగానే పనిచేస్తుంది అన్నారు.

భూ బాధితులు ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకత్వం వెంటనే కదిగి తీసుకొని సమస్యకు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. తింటూ రాష్ట్ర నాయకత్వం గురువారం ఉదయం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోణాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర భూ బాధితుల సదస్సుకు ప్రకాశం జిల్లాలోని కనిగిరి, పామూరు, ఒంగోలు, కొండపి, దోర్నాల ప్రాంతాల నుండి దాదాపు 60 మంది భూ బాధితులు హాజరయ్యారు.

నగరంలో గంజాయి పట్టివేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

పలు దొంగతనాలకు పాల్పడుతూ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత గంజాయిని తరలించేందుకు నగరంలోని సీతారాంపురం కొండపై ఉండగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి వారు వద్ద నుంచి 20 కేజీల గంజాయి 50 గ్రాముల బంగారు గొలుసు సుమారు స్వాధీనం చేసుకున్నామని వాటి యొక్క విలువ 2,80,000 ఉంటుందని ఒకటో పట్టణ సీఐ వై నాగరాజు తెలిపారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో ముద్దాయిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లూరు మండలానికి చెందిన రాయపాటి జబర్దస్త్ అనే వ్యక్తి గతంలో మర్డర్ కేసులో ముద్దాయిగా ఉన్నాడని, గోరంట్ల ఏడుకొండలు, పొదిలి నరసింహం, మేడికొండ రంగా అను ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మెగా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ కేసులో స్పెషల్ టీం ఒంగోలు వన్ టౌన్ ఎస్ఐ కిషోర్ బాబు ఎస్సై కె సురేష్ ఏఎస్ఐఎం సాయి హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ విజయ్ కానిస్టేబుల్ అనిల్ కూడిన ప్రత్యేక వందనం ముమ్మర ప్రయత్నాలు చేసి పట్టుకోవడం జరిగిందని వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు.

ఈ కేసులో ముద్దాయిలను పట్టుకొని అరెస్ట్ చేసినందుకు జిల్లా ఎస్పీఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారని అన్నారు.

పారిశుధ్య పనులపై సమీక్షించిన నూతన కమిషనర్

vivo S1 Pro
48MP AI Quad Camera

vivo S1 Pro
48MP AI Quad Camera
2024.08.28 16:49

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

బుధవారం నగర కమీషనర్ కె వెంకటేశ్వరరావు నూతన బాధ్యతలు చేపట్టిన తరువాత మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలతో పారిశుధ్య పనులపై సమీక్ష నిర్వహించారు. వార్డ్ శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలతో సచివాలయ పరిధిలో పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య పనులు చేపించే బాధ్యత తీసుకుని శుభ్రమైన నగరంగా మెరుగుపరచాలని తెలియచేసారు. ప్రతి రోజూ ఉదయం 5:30 గంటలకు, మధ్యాహ్నం మస్టర్ వేయాలని, దానిని వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేయాలని తెలియచేసారు. వార్డు సచివాలయం పరిధిలో ప్రతి రోజు రోడ్లు శుభ్రపరుచుట, కాలువలలో సిల్టు తీయుట, స్ప్రేయింగ్, ఫోగింగ్, బ్రషింగ్, అంటి లార్వాల్ ఆపరేషన్స్, బ్లీచింగ్ తదితర కార్యక్రమములు క్రమం తప్పకుండ చేయాలన్నారు. పారిశుధ్య పనులు జరిగే సమయంలో కమీషనర్ పారిశుధ్య పనులు జరిగే ప్రదేశాలలో సందర్శిస్తానని తెలియచేసారు. ఆ సమయములో ఎవరైనా పని చేయక కనిపించని యడల సంబంధిత అధికారుల పై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలియచేసారు.

పని వేళలో కార్మికులు తప్పనిసరిగా ఆప్రాన్ ధరించాలని తెలియచేసారు. ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లు ఊడ్చుటం లాంటి కార్యక్రమాలు ఉదయం 7 గంటలలోపు ముగించుకుని తరువాత ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం చేయాలని తెలిపారు. పారిశుధ్య పనులు ముందు, తరువాత ఫోటోలు వాట్సాప్ గ్రూప్ లో షేర్ చేయాలని తెలియచేసారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్, బ్లాక్ స్పాట్స్ తగ్గించాలని తెలియచేసారు. ప్రతి సచివాలయములోని కార్మికుల జాబితా మరియు పారిశుధ్య పనులకు ఉపయోగించే వాహనాల జాబితా, ఆయిల్ స్ప్రేయింగ్ మెషీన్స్, పుష్ కార్లు, డంపర్ బిన్స్ సరిగా ఉన్నాయో లేవో చూసుకుని ఏవైనా రిపేర్లు ఉన్న యడల ఎం.హెచ్. ఓ గారికి తెలియచేసిన యడల రిపేర్లు చేపించబడునని తెలియచేసారు.

సెక్రటరీల ఫోటోలు, వివరాలు ఇచ్చిన యడల ఐడెంటిటీ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. కాలానుగుణ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలని నగరంగా తీర్చిదిద్దడమే దృఢ నిశ్చయముగా పనిచేయాలని తెలియచేసారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ బాబ్జి, పిచ్చయ్య, తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్క రైతు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి శేషారెడ్డి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 28)

యర్రగొండపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులందరూ ఈ గ్రాఫ్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శేషారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మొగుళ్ళపల్లి, వాదంపల్లి,

వీరభద్రపురం గ్రామాల రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. గ్రామాల్లో ఉండే విఏఏ, వీహెచ్ఏ, వీఆర్వోలు తప్పనిసరిగా ప్రతి ఒక్క రైతు పొలం దగ్గరికి వెళ్లి రైతుల సాగు చేస్తున్న పంటలను ఈ పంట యాప్ ద్వారా నమోదు చేయవలెనని తెలిపారు. అదేవిధంగా సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇలా పంట నమోదు చేయించుకోవడం వల్ల ఏవైనా పంట నష్టముల సంబంధించినప్పుడు లేదా పంటల భీమా వర్తించునకు అవకాశం ఉన్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి, ఏఈఓ మాల్యాద్రిరెడ్డి, విఏఏలు వివేక్, జాషువా, రమేష్, మొగలపల్లె సర్వేయర్ రాజు నాయక్ పాల్గొన్నారు.

గొలగమూడి వెంకయ్య స్వామి కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం అరాచకాలను అరికట్టాలి

వంశపారంపర్య కుటుంబ సభ్యుల ఆవేదన

నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్
ప్రెస్ క్లబ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 28)

గత కొన్ని సంవత్సరాలుగా హైకోర్టు ఆదేశాల మేరకు కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపడుతున్న బాలసుబ్రమణ్యం అరాచకాలను అరికట్టాలని అతన్ని వెంటనే కార్యనిర్వాహన అధికారి పోస్ట్ నుంచి తొలగించాలని కుటుంబ సభ్యులు సోంపల్లి పెంచలయ్య ఆరోపించారు. నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య స్వామి కుటుంబ సభ్యులైనటువంటి సోంపల్లి పెంచలయ్య మాట్లాడుతూ తాము స్వయాన వెంకయ్య స్వామి కుటుంబ సభ్యులమని తాము ఆరాధన ఉత్సవాలకి వచ్చినప్పుడు తగిన గౌరవం ఇవ్వలేదని వారు వారు ఆరోపించారు. స్వయానా వెంకయ్య స్వామి సమాధి అయినప్పుడు తమ కుటుంబ సభ్యుల చేతనే కార్యక్రమాలన్నీ నిర్వహించామని ఆయన తెలిపారు అటువంటి కుటుంబ సభ్యులకు ఆరాధన ఉత్సవాలప్పుడు స్వామిని దర్శించుకునే దానికి కుటుంబ సమేతంగా వస్తే తగిన గౌరవం ఇవ్వలేదని వారు ఆవేదన చెందారు. కనీసం భక్తులకు ఇచ్చిన మర్యాద కూడా కుటుంబ సభ్యులకు పోవడం వల్ల వారు తమ ఆవేదనను వెళ్ళబుచ్చారు. తాము ఎక్కడ నివసిస్తూ సంవత్సరానికి ఒక పర్యాయము ఆరాధన ఉత్సవాలకు వస్తుంటామని ఈ ఆరాధన ఉత్సవాల్లో కూడా తమకు గౌరవం ఇవ్వకపోవడం వల్ల వారు వారు వారు తమ అభ్యంతరం ఎత్తపరిచారు. తాను ఒక పైసా జీతం కూడా తీసుకోకుండా కేవలం వెంకయ్య స్వామికి సేవ చేస్తున్నానని బాలసుబ్రమణ్యం చెప్పడం సిగ్గుచేటు అన్నారు. గొలగమూడి ఆలయమును అడ్డం పెట్టుకొని బాలసుబ్రమణ్యం లక్షలకు లక్షలు సంపాదించి ఏసీ రూములో అనుభవిస్తూ కుటుంబ సభ్యులను అగో పరచడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా తన పనితీరును మార్చుకోవాలని హితవు పలికారు. ఈ విషయంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు ఏది ఏమైనప్పటికీ బాలసుబ్రమణ్యాన్ని ఆ పోస్టు నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు

బెంగాల్ అత్యాచార సంఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చెయ్యాలి

బిజెపి మహిళా మోర్చా డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

కోల్‌కతాలో డాక్టర్ రేప్ మర్డర్ విషయంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వైఖరి దారుణమని బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన సెక్రెటరీ బలమురి విజయరావు మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్లో జరిగిన సంఘటన బాధిత మహిళలు జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండించాల్సింది పోయి నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ క్రూరత్వానికి ప్రతికాష్ట అని మండిపడ్డారు. ఆపద సమయంలో సేవచేసే వైద్యులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తున్న మహిళ కు ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. తక్షణమే నిందితులపై కఠిన చర్యలు తీసుకొని కఠిన శిక్ష వేయాలని అటువంటి దారుణ సంఘటనలు మహిళలపై జరక్కుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్లో జరిగిన ఘటన పట్ల యావత్తు దేశం మొత్తం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. నిందితులకు శిక్షించాల్సిన మమతా బెనర్జీ ప్రభుత్వం నిందితులను కాపాడేందుకు కష్టపడుతుందని అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని అన్నారు. ఒక మహిళగా పరిపాలిస్తూ రాష్ట్రంలో మహిళలకే రక్షణ కరువవ్వడం పట్ల మహిళ రక్షణ రాష్ట్రంలో ప్రశ్నార్ధకం అయినట్లుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టలేని చేతగాని మమత ప్రభుత్వం వెంటనే రాజీనామా చేసి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులకు శిక్షించాలని కోరుతూ పోరాడుతున్న యువకులను విద్యార్థులను డాక్టర్లపై మమతా బెనర్జీ ప్రభుత్వం టీయ్యర్ గ్యాస్, లాఠీచార్జి ప్రయోగించి పోరాటాన్ని అణిచివేయాలనుకోవడం, నిందితులను కాపాడాలనుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.

ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పై బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంక్షేమం, అర్చక సంక్షేమం కోసం తీసుకున్న పలు ఆర్థిక సంబంధమైన నిర్ణయాలు యావత్ ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ బంధువులకు అత్యంత సంతోషాన్ని కలిగించిందని బ్రాహ్మణ సాధికారిక కోఆర్డినేటర్ టివి శ్రీరామమూర్తి, రాష్ట్ర కార్యదర్శి కామరాజుగడ్డ కుసుమకుమారిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్థికంగా రాష్ట్రం అత్యంత క్లిష్టమైన స్థితిలో వున్నప్పటికి ఎన్నికల మ్యానిఫెస్టోలో మన బ్రాహ్మణ జాతికి ఇచ్చిన వాగ్దానం మేరకు బ్రాహ్మణులకు, అర్చకులకు అనుకూలంగా తీసుకున్న సముచిత నిర్ణయం అర్చక సోదరులకు, దేవాలయాల అర్చకులకు రూ.5 వేల నుంచి 10 వేలకు పెంచటం, రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచటం, ప్రతి దేవాలయంలో ఒక బ్రాహ్మణ బంధువుని పాలక మండలి సభ్యునిగా నియమించటం ఇంకా హిందూ దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చెయ్యడం, హిందూ దేవాలయాలలో ఆధ్యాత్మిక శోభకు ప్రత్యేక నిర్ణయాలు, హిందూ దేవాలయాల పవిత్రత కాపాడటానికి నిర్ణయం మొదలైన బ్రాహ్మణ అర్చక సానుకూల నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి నిర్ణయాలకు సహకరించిన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన రావుకి బ్రాహ్మణ బంధువులందరి తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరి శ్రీనివాస, ఫణి, రాజేష్ ,గంజాం రంగనాథ్, యామీజాల ప్రసన్న, లంకా ప్రసన్న, మారుతీ, వంశీ, మల్లికార్జున, సుజాత, వనజ, తదితరులు పాల్గొన్నారు.

కోవూరు సుధాకర్‌రెడ్డి స్వీట్ షాప్‌ను ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 28)

నెల్లూరు విజయమహల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన కోవూరు సుధాకర్‌రెడ్డి స్వీట్స్ అండ్ బేకరీ షాప్ ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డికి సుధాకర్ స్వీట్స్ అండ్ బేకరి అధినేత సుధాకర్‌రెడ్డి ఆయన కుమారులు కృష్ణారెడ్డి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి ఎంతో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. 40 ఏళ్లుగా స్వీట్స్ బిజినెస్ రంగంలో రాణిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. కోవూరు నుంచి మొదలైన సుధాకర్రెడ్డి వ్యాపార ప్రస్థానం నేడు నెల్లూరు దాకా విస్తరించడం చాలా సంతోష దాయకమన్నారు. స్వచ్ఛమైన నెయ్యితో తయారుచేసే స్వీట్లకు సుధాకర్ స్వీట్లు ఫేమస్ అన్నారు. అదే ఒరవడి కొనసాగిస్తూ నెల్లూరులో కూడా మంచి పేరు తెచ్చుకొని కస్టమర్లకు స్వచ్ఛమైన స్వీట్లు అందించాలని కోరుకుంటున్నానన్నారు. సుధాకర్‌రెడ్డి దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోడూరు కమలాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సలెన్సీ అవార్డుకు ఐదు పాఠశాలల ఎంపిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ గేమ్స్ నందు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు అందించే స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డ్స్ కొరకు ఐదు పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి డి సుభద్ర అధ్యక్షతన ఒంగోలు డివైఈఓ, ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్, బి శ్రీనివాసరావు, ఎస్జీఎఫ్ సెక్రటరీ వనజ, కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. వాటిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు సంతనూతలపాడు మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొనకొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరుగుమల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువాజీపేట కనిగిరి మండలం, జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల పాకల సింగరాయకొండ మండలంకు చెందిన స్కూళ్ళు ఎంపికయ్యాయి. ఎంపికైన పాఠశాలలకు మేజర్ ధ్యాన్చంద్ జయంతి పురస్కరించుకొని ఆగస్టు 29వ తేదిన జాతీయ క్రీడా దినోత్సవం రోజున మధ్యాహ్నం 2 గంటలకు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ మైనంపాడు నందు జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతిభ పురస్కారాలు అందజేస్తారని పాఠశాలల క్రీడల సమాఖ్య అధ్యక్షురాలు, జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర, క్రీడల కార్యదర్శి కె వనజ తెలిపారు.

సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌కు పరామర్శ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 28)

నెల్లూరు నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మహమ్మద్ ఖలీల్ అహ్మద్‌ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు బుధవారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పరామర్శించారు. ఈ మేరకు ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ ఖలీల్ అహ్మద్ ను పరామర్శించి ఆరోగ్యం విషయాలను అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకుని ప్రజాసేవలో పాల్గొనాలని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆశాభవం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖలీల్ అహ్మద్ కు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు. మంగళవారం రాత్రి ఖలీల్ అహ్మద్ గుండెపోటుతో మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. నగర వైసీపీ ఇన్చార్జ్ మహమ్మద్ ఖలీల్ అహ్మద్ ను పరామర్శించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం శ్రీనివాస్, యేసు నాయుడు, సీహెచ్ సూరిబాబు, మొయినుద్దిన్, షేక్ హలీం, షేక్ ఖలీల్ తదితరులు ఉన్నారు.

శ్రీవారిని దర్శించి మొక్కు చెల్లించిన 47వ డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు

మంత్రి నారాయణ కుమార్తె సింధూర పర్యవేక్షణలో వెంకటేశ్వరుని దర్శనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 28)

నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పొంగూరు నారాయణ భారీ మెజారిటీతో గెలిస్తే...తామంతా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని మొక్కు చెల్లించుకుంటామని నెల్లూరు నగరం 47వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు మొక్కుకున్నారు. ఈ క్రమంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పొంగూరు నారాయణ భారీ మెజారిటీతో విజయం సాధించారు. దీంతో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు ఆధ్వర్యంలో.. స్థానిక 47వ డివిజన్ నాయకులు ధర్మవరపు గణేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు మంగళవారం అలిపిరి నుంచి తిరుమల వరకు కాలినడకన తిరుమలకు బయలుదేరి వెళ్లిన విషయం తెలిసిందే. వీరితోపాటు మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె.. పొంగూరు సింధూర ఉన్నారు. ఆమె పర్యవేక్షణలో వారంతా బుధవారం ఉదయం తలనీలాలు సమర్పించి కలియుగ దైవం వేంకటేశ్వరుని స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన ఎమ్మెల్యే కావ్య

(షణ్ముఖ వెలుగు, కావలి, ఆగస్టు 28)

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అమరావతిలో కలిశారు. కావలి నియోజకవర్గంలో చేపట్టబోతున్న అభివృద్ధి పనుల గురించి చంద్రబాబుకి వివరించారు. అమృత్ పథకం పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా ఆహ్వానించారు. కావలిలో చేపట్టబోతున్న పనులను ఆయనకు వివరించారు.. కావలి-తుమ్మలపెంట రోడ్డు, రాజుపాలెం-ఇసుకపల్లి రోడ్డు, దగదర్తి-బుచ్చి రోడ్డు పనుల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. దామవరం ఎయిర్ పోర్టు నిర్మాణ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు..

సమన్వయంతో పనిచేసి వినాయక చవితి నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయండి

ఇరుగాళమ్మ గణేష్ ఘాట్, పెన్నానది ఘాట్ వద్ద పక్కాగా ఏర్పాట్లు

నిమజ్జనం సాగే 8 మార్గాల్లో పటిష్ట బందోబస్తు

భారీ క్రేన్లను నిమజ్జనానికి అందుబాటులో ఉంచండి

అధికారులకు దిశానిర్దేశం చేసిన జాయింట్ కలెక్టర్ కార్తీక్

సెప్టెంబర్ 5వ తేదీలోగా అనుమతులకు దరఖాస్తులు చేసుకోవాలి

నిర్వాహకులకు సూచన

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 28)

వచ్చే నెల 7న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి నగరంలో నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరణ్ సమావేశ మందిరంలో వినాయక చవితి నిమజ్జన ఉత్సవాల నిర్వహణపై జేసీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని ఇరుగాళమ్మ గుడి వద్దనున్న గణేష్ ఘాట్, రంగనాయకులపేట వద్దనున్న పెన్నా ఘాట్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా జాయింట్ కలెక్టరు సమీక్షించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇరుగాళమ్మ గుడి, పెన్నానది ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను అడిషనల్ కమిషనర్ శర్మద, ఈఈ చంద్రయ్య జేసీకి వివరించారు. ఘాట్ల వద్ద రూ.1.60 కోట్లతో సివిల్ వర్క్స్ చేపడుతున్నట్లు చెప్పారు. రెండు ఘాట్ల వద్ద రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు, తాగునీటి స్టాళ్ల ఏర్పాటు, బారికేడిరగ్, హైడ్రాలిక్ క్రేన్లు, గ్రానైట్ రిపేర్లు, రోడ్ల ప్యాచ్ వర్క్స్, మొబైల్ టాయిలెట్స్, ఎల్ఈడి లైటింగ్, ఫ్లడ్ లైట్లు, సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, పెయింటింగ్, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలకు స్టేజి నిర్మాణాలు మొదలైన ఏర్పాట్లను చేపడుతున్నట్లు కార్పొరేషన్ అధికారులు జేసీకి వివరించారు. అలాగే ఇరుగాళమ్మ గణేష్ ఘాట్ ప్రాంతాన్ని 6 జోన్లు, పెన్నా ఘాట్ ప్రాంతాన్ని 5 జోన్లుగా విభజించి మూడు షిఫ్టుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు ఈఈ చంద్రయ్య చెప్పారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 7వ తేదీన వినాయకచవితి పర్వదినం మొదలుకానుందని, తొలిరోజు నుంచే ఘాట్ల వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలన్నారు. వినాయక చవితి మొదలైన మొదటి రోజు 7వ తేదీ, మూడో రోజు 9వ తేదీ, ఐదో రోజు 11వ తేదీన సామూహిక నిమజ్జనం చేయడానికి ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం వున్నందున అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎక్కువ కెపాసిటీ గల క్రేన్లను ఘాట్ల వద్ద అందుబాటులో వుంచాలని ఆదేశించారు. విగ్రహాల ఏర్పాటు, విద్యుత్, మైక్ పర్మిషన్లు ఎప్పటిలాగా ముందుగా తీసుకోవాలని,సెప్టెంబర్ 5వ తేదీలోగా అనుమతులకు దరఖాస్తులు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఇరుగాళమ్మ గుడి వద్దనున్న గణేష్ ఘాట్ వద్ద చెరువులో పూడికతీత పనులు పూర్తి చేయాలని, విగ్రహాలు మునిగేందుకు సరిపడ నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. నిమజ్జనానికి విగ్రహాలు తరలించే 8 మార్గాల్లో విద్యుత్ తీగలు విగ్రహాలకు అడ్డురాకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను జేసీ ఆదేశించారు. ఘాట్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా గజ ఈతగాళ్లను, పడవలను అందుబాటులో ఉంచాలని ఫైర్, మత్స్యశాఖ అధికారులకు సూచించారు. నగరంలో విగ్రహాల నిమజ్జనం సమయంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎఎస్పీలకు సూచించారు. ఘాట్ల వద్ద మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సూచనలను కూడా జేసీ పరిగణలోనికి తీసుకుని, అందుకనుగుణంగా అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో ఎఎస్పీలు సౌజన్య, శ్రీనివాసరెడ్డి, డిఆర్‌వో లవన్న, అడిషనల్ కమిషనర్ శర్మద, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్, కార్పొరేషన్ ఈఈ చంద్రయ్య, ఆర్డీవో మలోల, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పిట్టి సత్య నాగేశ్వరరావు, సురేంద్రరెడ్డి, ఎవిఆర్ మోహన్‌రావు, శ్రీకాంత్, బయ్యా వాసు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

DR.B.R.AMBEDKAR GURUKULAM,NAIDUPET

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 28)

జులై నెలలో నాయుడుపేట గురుకుల పాఠశాలలో 150 మంది పిల్లలు పాఠశాలలోనే ఆహారం తినే అస్తవ్యస్తతకు గురై కొంతమంది ప్రాణాపాస్థితికి చేరుకున్న సంఘటన మరోకముందే. మళ్లీ అదే నాయుడుపేట గురుకుల పాఠశాలలో మళ్లీ 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గురుకుల పాఠశాలలో అసలు ఏం జరుగుతుంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని బయటకు తెలీయనీయకుండా విశ్వ ప్రయత్నాలు చేసిన సిబ్బంది కొంతమంది విద్యార్థులను గుట్టు చప్పుడు కాకుండా తల్లిదండ్రులను పిలిపించి ఇళ్లకు పంపుతు బయట హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకుని ఆరోగ్యం కుదుటపడిన తర్వాత రమ్మని చెప్తున్నారు విద్యార్థులను ఎందుకు పంపించేస్తున్నారని ఉపాధ్యాయులను ప్రశ్నించగా వినాయక చవితి సెలవులని సాకు చెబుతూ ఇంత పెద్ద విషయాన్ని దాచేసే ప్రయత్నం చేస్తున్నారు. వినాయక చవితి సెలవులను ప్రభుత్వం ప్రకటించక ముందే నాయుడుపేట గురుకుల పాఠశాలలో ముందస్తుగా వినాయక చవితి సెలవులు ఇస్తున్నారంట వినడానికి ఇది కాస్త విడ్డూరంగా ఉన్న నేటి ఉదయం నుంచి అక్కడ జరుగుతున్న ఉదంతం తెలిసి పలువురు విస్తు పోయారు. విద్యార్థి సంఘాల చొరవతో పిల్లలు అస్తవస్థతకు గురైన విషయం బయటకు తెలిసే సరికి చేసేదిలేక పిల్లల తల్లిదండ్రులపై నిందను మోపే ప్రయత్నాలు చేస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. పిల్లల విషయం తెలిసి గురుకుల పాఠశాలను పరిశీలించిన నాయుడుపేట తాహసిల్దార్, డిప్యూటీ తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు తెస్తున్న తినుబండారాలు పాడైపోయి ఉండడంతో అవి పిల్లలు తినడం వల్ల ఇలాంటి చోటు చేసుకున్నాయని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది తెలిపారని అన్నారు.గురుకుల పాఠశాలలో పెడుతున్న ఆహారం చికెన్ కారణంగా ఇలాంటి దుస్థితి సంభవించిందని విద్యార్థి సంఘాల నుంచి వస్తున్న అనుమానాలపై కూడా విచారణ చేపడుతున్నామని విచారణ పూర్తయిన వెంటనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని వారు తెలియజేశారు. ఏదేమైనాప్పటికీ ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమైన విషయమని ఇలాంటివి పునరావతం కాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపాల్ ను పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు.

చేతులెత్తి మొక్కుతాం మాభూములు లాక్కోవద్దు

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 28)

మండలంలోని బత్తలవల్లం గ్రామంలోని తమ భూములను లాక్కొవద్దని పేదప్రజలు అటవీశాఖ అధికారులను వేడుకుంటున్నారు. మా తాతలు, మేము వీటి పైనే తాము ఆధారపడి జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బత్తలవల్లం గ్రామంలో అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా తమ భూములు ఆక్రమిస్తున్నారని తమను బెదిరిస్తున్నారని బత్తలవల్లం గ్రామ పేదప్రజలు ఆరోపిస్తున్నారు. భూములపై అటవీశాఖ అధికారుల తీరును వ్యతిరేకిస్తున్నారు. మా గ్రామంలో 300 కుటుంబాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన 200 కుటుంబాలకు భూమి లేకపోవడంతో 80 ఏళ్ల క్రితమే స్థలాల కోసం మా తాతలు, నాన్నలు అధికారులకు తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది అటవీశాఖ అధికారులు బెదిరింపులు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.అయినా సరే తాము వదిలిపెట్టి పోయేవారం కాదని అంటున్నారు. ఇప్పుడు వచ్చిన అధికారి మా మీద కేసులు పెడతామని బెదిరిస్తు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మా భూములు వదిలిపెట్టి వెళ్లే ప్రసక్తే లేదని లేనిపక్షంలో చావడానికైనా సిద్ధమేనని హెచ్చరిస్తున్నారు.

కండలేరు ఎడమకాలువకు జలకళ

రైతుల కోరిక మేరకు నీరు విడుదల చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

తుప్పుపట్టినవంటూ ఐదేళ్లుగా మూలన పెట్టిన మోటార్ల ద్వారానే కాలువలో గంగమ్మ పరవళ్లు


IRRIGATION SCHEME
NAME OF THE PROJECT : KANDALERU LEFT CANAL LIFT IRRIGATION SCHEME
TOTAL IRRIGATION POTENTIAL PROPOSED FOR THE PROJECT : 20,704 ACRES
K.R.DAM LOW LEVEL CANAL SLUICE SILL LEVEL : +58.000M
K.R.DAM HIGH LEVEL CANAL SLUICE SILL LEVEL : +74.000 M
STATIC HEAD : 20.000M
NO. OF PUMPS : 2 NO'S
TYPE OF PUMPS : VT TYPE
CAPACITY OF PUMP : 2050 HP EACH
PIPE DIAMETER : 1800
PIPE LINE LENGTH OF EACH ROW : 6.550 KMS
PIPE LINE ROWS : 2 ROWS
DISCHARGE OF EACH 1800 MM DIA PIPELINE : 130 CUSECS
DISCHARGE (TOTAL) : 260 CUSECS
SUBSTATION CAPACITY : 33/66 KV

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 28)

ఏ ఎన్నికల్లోనూ పొదలకూరు ప్రజలు నాకు మెజార్టీ ఇవ్వకపోయినా, ఈ ప్రాంత అభివృద్ధిని మాత్రం విస్మరించలేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం కండలేరు ఎడమకాలువకు నీటి విడుదల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కండలేరు ఎడమ కాలువ లిఫ్ట్ నిర్మాణానికి రూ.61 కోట్లు మంజూరు చేయిస్తూ 2014 అక్టోబర్ లో జీఓ తీసుకొచ్చానన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించుకుని 2017 నవంబర్‌లో ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. 4100 హెచ్.పీ సామర్థ్యం కలిగిన ఈ మోటార్లు రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తున్నాయి. ఆరు మండలాల పరిధిలో 20,704 ఎకరాలకు నీళ్లు అందిస్తాయన్నారు. ఒక్కో మోటారు 130 క్యూసెక్కుల వంతున 260 క్యూసెక్కుల నీటిని పంప్ చేస్తాయన్నారు. పొదలకూరు మండలంలో 16824 ఎకరాలు, చేజర్ల మండలంలో 1426 ఎకరాలు, సైదాపురం మండలంలో 1063 ఎకరాలు, మనుబోలు మండలంలో 249 ఎకరాలు, వెంకటాచలం మండలంలో 536, నెల్లూరు రూరల్ మండలంలో 606 ఎకరాలు ఈ కాలువ పరిధిలో ఉన్నాయని తెలిపారు. రైతుల అవసరాల మేరకు 2017లో 0.62 టీఎంసీలు, 2018లో 1.154 టీఎంసీలు, 2019లో 0.5 టీఎంసీల నీటిని విడుదల చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎత్తిపోతల ప్రాజెక్టును మూలనపెట్టేశారు. కనీసం కరెంటు చార్జీలు కూడా చెల్లించలేదన్నారు. తుప్పు పట్టిన మోటార్లంటూ ఆనాటి మంత్రి కాకాణి నోటికొచ్చినట్టు మాట్లాడాడన్నారు. రైతుల నుంచి తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తడంతో 2024 ఎన్నికలకు ముందు ఓట్లు కోసం 0.4 టీఎంసీల నీటిని వదిలిపెట్టారని తెలిపారు. రెండు రోజుల క్రితం తాను అంకుపల్లికి వచ్చి వెళుతుండగా పొదలకూరు బస్టాండ్ వద్ద నాయకులు, రైతులు ఆపి నిమ్మ చెట్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడానని, బుధవారం అందరి సమక్షంలో నీళ్లు విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. రైతుల కోసం ఉపయోగపడే ప్రాజెక్టు కరెంటు బిల్లుల చెల్లింపు నిలిపేసిన వారికి మంత్రి పదవులు ఎందుకో అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు నోర్లు పారేసుకోవడం తప్ప రైతుల కోసం చేసింది శూన్యమన్నారు. అస్తవ్యస్త పాలనతో కీలకమైన ఇరిగేషన్, వ్యవసాయ శాఖలను మూసేశారని చెప్పారు. నారా చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత తిరిగి బిందు తుంపర్ల సేద్యం, వ్యవసాయ యాంత్రీకరణ తదితర పథకాలు ప్రారంభమయ్యాయన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలో ప్రక్షాళన మొదలైందన్నారు. శ్రీశైలం నుంచి 16 వేల క్యూసెక్కులకు పైగా ప్రవాహం వస్తుండటంతో సోమశిలలో నీటి మట్టం 34 టీఎంసీలకు చేరడం ఆనందదాయకమన్నారు. సోమశిల నుంచి కండలేరుకు ప్రస్తుతం 4 వేలు క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆ నీటిని 6 వేల క్యూసెక్కులకు పెంచబోతున్నామన్నారు. పెన్నా పరివాహక ప్రాంతంలోనూ వర్షాలు మొదలైతే సోమశిలతో పాటు కండలేరు నిండిపోవడం ఖాయం. ఆయకట్టు మొత్తం మొదటి పంటను రైతులు పండించుకోబోతున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు, కరువు కవలపిల్లలని మాట్లాడిన వారికి ఇప్పుడు నిద్రపట్టడం లేదన్నారు. కరువు రావాలని, రైతులు ఇబ్బందులు పడాలని కలలు కంటూ వచ్చారు. వారి కలలు కలలుగానే మిగిలిపోయాయన్నారు. తోడేరు రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఐదారు గ్రామాల రైతులు కండలేరు లిఫ్ట్ ద్వారా నీళ్లు వదలాలని ధర్నా చేశారు.

తుప్పు పట్టిన మోటార్లని నోటికొచ్చినట్టు కూశాడు. ఈ రోజు బటన్ ఆన్ చేయగానే మోటార్లు బ్రహ్మాండంగా పనిచేస్తూ నీళ్లు వస్తున్నాయి. లిఫ్ట్ ప్రాజెక్టు ద్వారా కండలేరు ఎడమకాలువ జలకళను సంతరించుకోవడం చూసి ఆరు మండలాల రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. సోమశిల దక్షిణ కాలువ పొదలకూరు మండల రైతుల పాతికేళ్ల కల. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో పదవులు పొందిన వారు కాలువతో పాటు రైతులను గాలికొదిలేశారన్నారు. తాను గతంలో ఓడినప్పుడు కూడా చంద్రబాబు నాయుడితో మాట్లాడి దక్షిణ కాలువ పనులు చేయించి సోమశిల జలాలు మండలానికి తీసుకొచ్చానని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే అమ్మవారిపాళెం, ప్రభగిరిపట్నం, కందమూరుకు నీళ్లు రాకుండా పనులను తోడేరు రెడ్డి ఆపేశాడన్నారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. టీడీపీ జనసేన బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. సోమశిల దక్షిణ కాలువ పనులను పూర్తి చేయడంతో పాటు గత ప్రభుత్వంలో నిలిపివేసిన దేగపూడి -బండేపల్లి కాలువను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తానన్నారు. పొదలకూరు ప్రజల ఓట్లతో దశాబ్దాలుగా రాజకీయ పదవులు అనుభవిస్తూ వచ్చిన కాకాణి కుటుంబం ఈ ప్రాంతానికి చేసింది శూన్యమన్నారు.

30న శ్రీగిరిలో సామూహిక సువాసినీ పూజ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 28)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 30 వ తేదీ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం 10 గంటలకు సామూహిక సువాసినీ పూజ (వరలక్ష్మి వ్రతం) నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు తెలిపారు. సామూహిక సువాసినీ పూజలో పాల్గొన దలచిన మహిళలు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. సామూహిక సువాసినీ పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ మాత అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్‌రెడ్డికి సన్మానం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 28)

గిద్దలూరు పట్టణంలోని పాములపల్లె రోడ్డులో టీడీపీ తెలుగుయువత నాయకులు గిద్దలూరు మద్దిలేటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు శ్రీ ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డికి పూలమాల శాలువాతో ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పొదిలి సిఐని సత్కరించిన గునుపూడి భాస్కర్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 28)

పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లును టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సామి రాజా, ఒగ్గు వెంకటరామయ్య, సోమిశెట్టి చిరంజీవి, పలువురు ఆర్యవైశ్య నాయకులు, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విలేకరులతో ఎస్ఐ ఆత్మీయ సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 28)

ఉలవపాడు మండల ఎస్ఐగా నూతనంగా కె అంకమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా విలేకరులు అందరినీ పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ- మండలంలోని వాళ్లు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉలవపాడులోని మెయిన్ రోడ్డు అంబేద్కర్ వెనుక బజార్లో ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఉంటుంది సిసి ఫుటేజ్ కూడా పనిచేయడం లేదు అని విలేకరులు తెలుపుటంతో ఎస్ఐ సానుకూలంగా స్పందించి అక్కడ సాయంత్రం పూట కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు 24 గంటలు అందుబాటులో ఉంటానని ప్రజల పట్ల శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూస్తానని అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి,దొంగతనాలు మొదలైన వాటిపై తగు చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు పాల్గొన్నారు.

NATIONAL HIGHWAY 16
RAILWAY TRACK
MANNERU RIVER
VILLAGE ROADS

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51,
NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939,
RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com